చందమామ చందమామ చందమామ

ఈ సంధి తెలిపే జ్ఞానులెవరే చందమామ

జంటనాగస్వరములూది చందమామ

పాముని పాదు పెకలించాలి చందమామ

తొమ్మిది వాకిళ్ళుమూసి చందమామ

పాముని పట్టవలెను చందమామ

కాయమనే పుట్టలోను చందమామ

మాయగానె మెలగియుండు చందమామ

భక్తియనే కట్టుకట్టి చందమామ

యుక్తిచేత పట్టవలెను చందమామ

దేహిదేహములసందు చందమామ

తెలియకుండ చుట్టుకుంది చందమామ

ఆ జపమంత్ర ధ్యానముచేత చందమామ

అఖండకళలతో వెలుగుచుండు చందమామ

పాముపట్టే యోగి ఎవరె చందమామ

అతనిపేరే సిద్ధగురుడె చందమామ